
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 212 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 25 అక్టోబర్ 2025

## బస్ ప్రమాద దుర్ఘటన..

## 16 బృందాలతో దర్యాప్తు

మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు

ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు

ఒకరిని గుర్తించాల్సి ఉంది

హోం మంత్రి అనిత



# నిద్రలోనే సజీవ దహనం

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం

19 మంది సజీవ దహనం.. ప్రమాద స్థలంలో హాహాకారాలు



**కర్నూలు**

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో - మిగతా3లో



## భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

- కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం
- పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.
- ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు
- కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు



## నీతీశ్ కుమార్ నాయకత్వంలో అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

- యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం
- ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది
- ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు
- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ



## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్

- మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన
- 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది.
- ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోంది

## అడవుల ఆక్రమణలకు పాల్పడితే

# కఠిన చర్యలు

- పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోం
- శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నాం
- దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దాం



**కృష్ణా**

అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. - మిగతా3లో


## విద్యారంగంలో వరల్డ్ క్లాసు వసతులు కల్పిస్తాం

# పెట్టుబడులు పెట్టండి

ఏపీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం

మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ (%ూర్‌త్నుఎవ%) ఆధ్వర్యాన మెల్‌బోర్న్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్

ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్

గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ



## ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయిన ట్రావెల్స్ బస్సు

వైసీపీ శవ రాజకీయాలు చేస్తోందంటూ పయ్యావుల కేశవ్ ఫైర్

ప్రమాదానికి గురైన బస్సుకు 2027 వరకు పర్మిట్ ఉందని వెల్లడి

అసలు పత్రాలను మీడియాకు చూపించిన మంత్రి పయ్యావుల

**కర్నూలు**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధిత కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉంటే, వైసీపీ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్, పర్మిట్లపై వైసీపీ నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి - మిగతా3లో



## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

- తీవ్రంగా స్పందించిన జైశంకర్
- మైనార్టీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడాలన్న ఐరాస
- ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించేలేవన్న జైశంకర్
- ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని వ్యాఖ్య



# భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ అడుగుజాడల్లోనే ఆఫ్ఘనిస్తాన్ నడుస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి కునార్/కాబుల్ నది నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. సుప్రీం నేత మౌలావి హిబాతుల్లా అకుండజాద ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. జలశాఖ మంత్రి ముల్లా అబ్దుల్ లతీఫ్ మన్సూర్ ఎక్స్‌లో రియాక్ట్ అయ్యారు. స్వంత జాలలను నియంత్రించుకునే హక్కు ఆఫ్ఘన్లకు ఉందన్నారు. స్వదేశీ కంపెనీలే ఆ నది సమీపంలో నిర్మాణాలు చేపడుతాయన్నారు. పాక్, ఆఫ్ఘన్ మధ్య ఉన్న డురాండ్ సరిహద్దుల్లో ప్రతి రోజు హింస చోటుచేసుంటకున్నది. ఆ బోర్డర్ సుమారు 2600 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్ర సంస్థకు ఆఫ్ఘన్ మద్దతు ఇస్తున్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. అయితే ఘర్షణల నేపథ్యంలో తాలిబన్ కీలక నిర్ణయం తీసుకున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎలాగైతే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారు. ఆ తరహాలోనే ఆఫ్ఘనిస్థాన్ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్కా ప్రావిన్సులో ఉన్న చిత్రాల్ జిల్లాలోని హిందూ కుష్ పర్వత శ్రేణుల నుంచి కునార్ నది ప్రవహిస్తుంది. ఆ నది తొలుత దక్షిణ దిక్కుకు ప్రయాణిస్తుంది. కునార్, నాన్‌ఘర్ ప్రావిన్సు మీదుగా ప్రవహిస్తూ కాబూల్ నదిలో కలుస్తుంది. ఆ రెండు నదులకు తోడుగా పీచ్ నది కలుస్తుంది. ఇక ఆ మూడు నదులు కలిసి పాకిస్థాన్‌లో తూర్పు దిశగా ప్రవహిస్తాయి. పంజాబ్ ప్రావిన్సులోని అట్టాక్ సిటీలో సిందూ నదిలో అది కలుస్తుంది. ఖైబర్ ఫక్తున్కా ప్రాంతంలో కాబుల్ నది కీలకమైంది. వ్యవసాయం, తాగు నీరు, విద్యుత్తు శక్తి జనరేషన్‌కు ఆ నీటినే వాడుతుంటారు. అయితే పాక్‌లోకి ప్రవేశించే ప్రాంతంలో ఆ నదిపై డ్యామ్‌లు నిర్మించాలని తాలిబన్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది



# నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

**సమస్తిపూర్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అటు ఎన్డీయే.. ఇటు ఇండియా బ్లాక్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు సమస్తీపుర్ జిల్లాలోని కర్పూరీ గ్రామం అందుకు వేదికైంది. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్ కు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులను కలిశారు. ఈ సందర్భంగా రోజ్‌గార్‌మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. "యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం. ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది. ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు. అది నాకు ఆనందాన్నిస్తోంది. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారికి కృతజ్ఞతలు" అని మోదీ అన్నారు. "తమ నాయకుడు తేజస్వీ యాదవ్ అని మరి మీ నేత ఎవరు" అంటూ ఇండియా బ్లాక్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుంది" అని వెల్లడించారు. అధికార కూటమి సీఎం అభ్యర్థి నీతీశ్ అని మోదీ చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

బిహార్ రాజకీయాల్లో కులం కీలక పాత్ర పోషిస్తుంది. ఎన్నికల ఫలితాలు నిర్ణయించడంలోనూ కుల సమీకరణాలదే ముఖ్య భూమిక. ఈ పరిస్థితిని మార్చేందుకు కొన్ని దశాబ్దాల క్రితమే పోరాడిన నేత కర్పూరీ ఠాకూర్. తన ఊరు పితౌంఝియాలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. అట్టడుగున ఉన్నవారిని రాజకీయంగా చైతన్య పరిచారు. ముఖ్యమంత్రి స్థాయికి చేరినా పూరి గుడిసెలోనే ఉండేవారు. బిహార్‌కు రెండు పర్యాయాలు (డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు) సీఎంగా సేవలందించి తన పాలనా దక్షతతో జన నాయక్‌గా చెరగని ముద్ర వేసుకున్నారు. గతేడాది ఆయన శత జయంతి వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నతో గౌరవించింది. మొదటిసారి నితీశ్ కుమార్‌ను ఎన్డీయే ప్రచార ముఖంగా ప్రస్తావించారు. అయితే, ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారా? అనే విషయం స్పష్టంగా చెప్పలేదు. ఎక్కడా కూడా సీఎం అభ్యర్థి అనే మాట ప్రస్తావించకుండానే.. ఈసారి కూడా సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లబోతున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలంటూ తేజస్వి సవాల్‌పై ప్రధాని మోదీ స్పందించినట్లయింది. కాగా, బీజేపీ.. తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడంలో వెను కడుగు వేస్తోందంటూ మహాఘట్‌బంధన్ విమర్శించింది. సీఎం నితీశ్ కుమార్ పార్టీ జేడీ(యూ)ని ఖతం చేయడానికి బీజే పీ కుట్రలు సాగిస్తోందంటూ తేజస్వీ యాదవ్ నిప్పులు చెరి గిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల్లో నితీశ్‌ను సీఎం అభ్యర్థి గా ప్రకటించిన బీజేపీ ఈసారి ఎందుకు ప్రకటించడం లేదు? దీని వెనుక అసలు కారణం ఏమిటి?" అంటూ తేజస్వీ ధ్వజమెత్తారు.



# ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. 19 మంది ప్రయాణికులు సజీవదహనమైన ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని వెనుక కుట్ర లేదా నిర్లక్ష్యం ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బెంగళూరులోని విధానసౌధలో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్, ఈ ఘటనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "గతవారం కూడా బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే దగ్ధమైంది. నేను ఇటీవల రాయచూర్‌కు వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు నాకు ఆ వీడియో చూపించారు. ఆ బస్సులో మంటలు రాగానే మా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒకరు డ్రైవర్‌ను పట్టుకుని గట్టిగా అరిచి హెచ్చరించడంతో ప్రయాణికులందరూ వెంటనే కిందికి దిగిపోయారు. ఆ బస్సులో సుమారు 20 మంది వైద్య విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు, స్వల్ప గాయాలతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారి ల్యాప్‌టాప్‌లు మాత్రం కాలిపోయాయి" అని ఆయన గుర్తుచేశారు. అంత పెద్ద ఘటన జరిగినా అధికారులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని, పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాజా ప్రమాదానికి గురైన బస్సు ఆపరేటర్ బెంగళూరుకు చెందిన వ్యక్తి కావడంతో, ఈ విషయంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, హోం మంత్రి జి.పరమేశ్వరను ఆదేశించినట్లు శివకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తాజా దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను, మరికొంతమంది ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ అద్దాన్ని పగలగొట్టి బయటకు దూకేశాం. కానీ, మా కళ్లెదుటే ఎంతోమంది మంటల్లో చిక్కుకుని చనిపోతుంటే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరిని చూసి తిరిగి బెంగళూరు వస్తుండగా %వా%-13 సీటులో ప్రయాణిస్తున్నానని వేణు తెలిపారు. "తెల్లవారుజామున 3 గంటలకు బస్సు ఆగింది. మళ్లీ కదలడం మొదలైన కాసేపటికే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. ఊపిరి ఆడలేదు. ఓ ప్రయాణికుడు తన చేతితో అద్దాన్ని పగలగొట్టాడు. అతనికి గాయమైనా, సుమారు 15 మంది బయటకు రావడానికి సాయం చేశాడు. బస్సు మొదట ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఐదు మీటర్ల దూరంలో నిలబడి తోటి ప్రయాణికులు కాలిపోవడాన్ని చూడాల్సి వచ్చింది. గంట తర్వాత మరో బస్సులో బెంగళూరు చేరుకున్నాను" అని వేణు వివరించారు.



## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్



ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని.. ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ.. ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

**అఫ్గాన్-పాక్ బోర్డర్ మూసివేత ఎఫెక్ట్..**
**కిలో టమాటా ధర 600 పాకిస్థానీ రూపాయలు**

పాక్ తన వాచ్‌లిస్ట్‌లో పలువురు మహిళా బలోచ్ కార్యకర్తల పేర్లను కూడా చేర్చి.. తన హద్దులను దాటిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల వారు కఠినమైన పర్యవేక్షణ, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి బ్యాంకు ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతాయని పేర్కొంది. బలోచ్ ఉద్యమకారులకు వ్యతిరేకంగా పాక్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం కూడా వారికి లేకుండా ఉండేందుకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉపయోగిస్తోందని తెలిపింది. పాక్ చేస్తున్న ఇటువంటి కుట్రలను అడ్డుకోవాలంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా ఆ దేశం ఉగ్రవాద నిరోధక చట్టాలను సవరించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది. బలోచిస్థాన్ ప్రాంతాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం కోసం బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడింది. పాక్‌లోని అత్యధిక ఖనిజ నిల్వలున్న ప్రావిన్స్‌గా బలోచిస్థాన్‌ను పేర్కొంటారు. ఇక్కడ చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక దేశం కోసం బలోచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

## మూన్‌లైటింగ్ ఆరోపణలు.. అమెరికాలో భారతీయుడికి 15 ఏళ్ల జైలు శిక్ష!



భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. అసలేం జరిగిందంటే.. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన



మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.

# ఎన్టీఆర్ బాటలో సంక్షేమం

**అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం.**

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



?తెలుగుదేశం పార్టీ రికార్డు ప్రపంచంలోనే మరే పార్టీకి లేదు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది. ?సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. ఏలూరు, సూపర్ సిక్స్ సహా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శుక్రవారం సాయంత్రం నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం గొప్పదని, ఆ ముహూర్త బలంతో 43 ఏళ్ళుగా ప్రతీ తెలుగువాడు గర్వంగా కాలర్ ఎగరేసుకునే విధంగా తెలుగుదేశం పార్టీ తిరుగులేనివిధంగా దూసుకువెళు తోందన్నారు. ఆయన ఆశీర్వాద బలంతో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తనలాంటి ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చి, ఆయన ఆశయాల సాధనకోసం నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కష్టపడుతున్నారని, అనేక కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి క్షణం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ దీపావళి పండుగ రోజు కూడా దుబాయ్, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటిస్తూ కష్టపడుతున్న విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలన్నారు. అభివృద్ధితో పాటు, సంక్షేమంలో కూడా వెనుకడుగు వేయకుండా, సూపర్ సిక్స్ సహా అన్ని హామీలు అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వైసీపీ నేతల మాయ మాటలు నమ్మినందుకు ఒకసారి రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, కాబట్టి మరోసారి అటువంటి మోసపు పార్టీ నాయకుల మాటలు ఎవ్వరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# భారత్ బలమైన ఆర్థిక శక్తిగా స్థానిక సంస్థల్లో బీజేపీ విజయ భేరి మోగించాలి





జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పి4 తప్పకుండ అమలు చేసు న్నాయని,ప్రపంచంలో భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గొప్ప ఆర్థిక శక్తిగా నిలవనుందని జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు. కుక్కు నూరు, వేలేరుపాడు మండలాల పర్యటనకు వెళ్లే ముందు మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆ పార్టీ సీనియర్ నేత చాట్రాతి ప్రసాద్ ఇంటి వద్ద విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 11వ స్థానంలో ఉన్న మన దేశం ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో నిలుపుతూ వృద్ధిలో నాలుగో స్థానానికి తీసుకొచ్చారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడమే కాకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని మోడీకి దక్కుద్దన్నారు . రాష్ట్రంలో పేదలకు వైద్యం అందించేందుకు, విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. పోలవరం నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి, క్యాడర్ లో చైతన్యాన్ని నింపేందుకు ఈ పర్యటన చేస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికలలో బిజెపి దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి నివాస్ జిల్లా కార్యదర్శి నివాస్ బిజెపి జిల్లా కార్య వర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ గుడ్ల రాంబాబు మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి ఎం లక్ష్మణ్ నెహ్రూ రెడ్డి కోటి రెడ్డి ఉద శ్రీనివాస్ రావు బాలు రామకృష్ణ మురళి ఊకె సూర్య చంద్ర రావు కిసాన్ మోర్చ నాయకులు బూత్ లెవెల్ నాయకులు టీ నరసాపురం అధ్యక్షులు సాయి విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఈజ్ వెల్ కాదా పవన్ వర్సెస్ రఘురామ...

**భీమవరం :** కూటమి లో అంతా బాగానే ఉన్నట్టు అటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేడర్‌కు సర్ది చెబుతూనే ఉంటారు. కానీ ఎప్పటికప్పుడు వాళ్లలో ఉన్న బేదాభిప్రాయాలు చాలా అంశాల్లో బయటపడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే అధికారి అంశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది అనడంలో అనుమానమే లేకుండా పోయింది.భీమవరం డీఎస్పీ జయసూర్యపై చాలాకాలంగా ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా పేకాట, జూదం లాంటి వాటిని ప్రోత్సహించడంతోపాటు ఎవర్నీ లెక్క చేయడం లేదనేది ఆయనపై ఉన్న ఆరోపణ. దానితో ఆయన్ను గతంలో ట్రాన్స్ఫర్ చేసినా మళ్ళీ భీమవరానికి పోస్టింగ్ తెచ్చుకోవడం స్థానిక ఎమ్మెల్యే (జనసేన ) తన అభిప్రాయానికి కూడా ఈ ఇష్యూలో విలువ లేదనడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ అంశంలో కలుగజేసుకున్నారు. డీజేపీని దీనిపై సమాచారం కోరడంతో వెంటనే రియాక్ట్ అయిన సీఎం, హోంమంత్రి, డీజీపీ సదరు అధికారిపై చర్యలు తీసుకున్నారు. హోంమంత్రి అనిత దీనిపై మాట్లాడుతూ కూటమిలో అంతా బానే ఉందని పవన్ ఆ అధికారిపై స్పందించక ముందే తమ వద్ద సమాచారం ఉందని అందుకే వెంటనే యాక్షన్ తీసుకున్నమని సర్ది చెప్పుకొచ్చారు. అయితే ముందుగానే జయసూర్య వ్యవహారంపై సమాచారం హోంశాఖ వద్ద ఉంటే ఇన్నాళ్లు తనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఇక లేటెస్ట్‌గా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ ఆ అధికారి చాలా మంచివాడు అని తనపై పవన్ కళ్యాణ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని అనడం తీవ్ర సంచలనం సృష్టించింది. అంటే స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)పవన్‌కు తప్పు సమాచారం ఇచ్చారని ఆయన అభిప్రాయమా అన్న విషయం చెప్పనే లేదు. ఒకవేళ జయసూర్య అంత మంచి అధికారి అయితే కూటమి ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకుంది అనే దానికీ ఆయన క్లారిటీ ఇవ్వలేదు. పైగా కొన్ని రకాల పేకాటకు అనుమతి ఉందంటూ ఆయన చెప్పుకు వచ్చారు. ఇప్పుడు అంతా “ంశ్రీశ్రీ తిబ చివశ్రీశ్రీ” అంటూ చెప్పుకొస్తున్న కూటమి అధినేతల మధ్య రఘు రామ కృష్ణ రాజు మాటలు పెద్ద గందరగోళాన్నే సృష్టించాయి.ఏపీ రాజకీయాల్ని గమనిస్తే ఒక్క విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతోందని విశ్లేషకులు అంటారు. అదే ‘పవన్ కళ్యాణ్‌కు కోపం వచ్చే ఏ పనీ చంద్రబాబు, లోకేష్ చేయడం లేదు “. పవన్ చెప్పిన ప్రాంతంలో వెంటనే రోడ్లు పడుతున్నాయి. పవన్’లులు’పై విమర్శలు చేస్తే వెంటనే చంద్రబాబు కూడా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి కందుకూరు బాదితులకు అంతటి ఉదార నష్ట పరిహారం ప్రకటన వెనుక కూడా పవన్ కి ఆ అంశంలో కోపం రాకూడదనే ఆలోచన అనే వాదన ఉంది. పవన్‌కి కోపం వస్తే బీజేపీ అధిష్టానానికి కోపం వచ్చినట్టే అని ప్రస్తుతం టీడీపీ భావిస్తోంది అనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. అదే టీడీపీ చర్యల్లో స్పష్టంగా కనపడుతోంది. కూటమిలోని కింది స్థాయి నేతల్లో ఇది కనపడడం లేదు. తమను లెక్కల్లోకి తీసుకోవడం లేదని టీడీపీ నేతలపై జనసేన ఎమ్మెల్యే లు, ఇతర నేతలు పదే పదే ఆరోపించినా పవన్ వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి పవన్‌కు అర్థం కావడంతో ఆయనే కొన్ని అంశాలపై సీరియస్ కావడం మొదలు పెట్టారు. ఇది టీడీపీ అధి నాయకత్వాన్ని కాస్త ఆలోచనలో పడేసింది. ఇలాంటి పరిస్థితిల్లో ఒక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై పవన్ విమర్శలు చేయడం వెంటనే ప్రభుత్వం స్పందించి అతనిపై చర్యలు తీసుకోవడం వరకూ బాగానే ఉన్నా ఇప్పుడు అదే అధికారికి అధికార టీడీపీ ఎమ్మెల్యే అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు మద్దతుగా మాట్లాడడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది. దీనితో చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్, అనిత లాంటి వాళ్ళు చెబుతున్నట్టు నిజంగా కూటమిలో అంతా “అల్ ఈజ్ వెల్ “ అనే మాట నిజమేనా అన్న కొత్త చర్చ ఏపీ ప్రజల్లో మొదలైంది.అయితే డిప్యూటీ స్పీకర్, ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాత్రం అదే డీఎస్పీకి క్లీన్ చిట్ ఇవ్వడం ఇప్పుడు కూటమి పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎస్పీ జయసూర్యకు మంచి ట్రాక్ రికార్డు ఉందని రఘురామ కృష్ణరాజు కితాబిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో జూదంపై పోలీసులు పట్టిష్టమైన నిఘా పెట్టారని అన్నారు. అందుకే డీఎస్పీపై ఆరోపణలు కొందరు పనిగట్టుకుని చేస్తున్నారని రఘురామ కృష్ణరాజు అభిప్రాయపడ్డారు. తన నియోజకవర్గమైన ఉండిలో ఎలాంటి జూదం జరగడం లేదని, పేకాట శిబిరాలు నడవడం లేదని స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డీఎస్పీపై నివేదిక కోరితే డిప్యూటీ స్పీకర్ మాత్రం క్లిన్ చిట్ ఇవ్వడం హాట్ హాట్ గా మారింది నిజానికి గోదావరి జిల్లాల్లో పేకాట అనేది

## సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్నబాబు ఆధ్వర్యంలో ధర్మాజీగూడెంలో వాహనాల తనిఖీ నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలను విధించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధిత సిబుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, కలిగి ఉండాలి మరియు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై వెంకన్న బాబు సూచించారు.

## జూదరుల అరెస్ట్

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):



తనకల్లు మండలంలోని కోటూరు గ్రామ పరిసర ప్రాంతంలో తనకల్లు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపి మరియు తన సిబ్బంది తో కలసి గ్యాంబ్లింగ్ రైడ్ నిర్వహించారు.ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.2,450/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశామని తనకల్లు ఎస్ఐ గోపి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యము మరియు పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా జూదం ఆడుతున్నట్టు పిలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

## అడవుల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**ఆ ఘటనపై పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి..**

మరోవైపు.. తిరుపతి జిల్లా వేదాంతపురం వద్ద స్వర్ణముఖి నదిలో నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటనపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ దుర్ఘటన తనకు తీవ్ర ఆవేదన కలిగించిందని తెలిపారు. నలుగురు యువకులు గల్లంతవగా, ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు సమాచారం ఇచ్చారని చెప్పుకొచ్చారు. గల్లంతైన వారి జాడ కనిపెట్టేందుకు చేపట్టిన చర్యలని అధికారులు వివరించారని అన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురుస్తున్న సమయమిదని... నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తాయని... వాటిలో ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారులు నీటి ప్రవాహాల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేశవ్ విమర్శించారు. మార్చి నెలలో ఇచ్చిన ఒక సర్టిఫికెట్‌ను చూపిస్తూ, బస్సుకు అర్హత లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి ఆ బస్సుకు 2027 వరకు పర్మిట్ చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన అసలు పత్రాలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు. “బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి.. ఇలాంటి సమయంలో రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం సిగ్గుచేటు” అని పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు.

## విద్యారంగంలో వరల్డ్ క్లాసు వసతులు కల్పిస్తాం పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధి కి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్ లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సమైక్య యూత్ అధ్యక్షుడు గంగిరెడ్ల సతీష్ జన్మదిన వేడుకలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లోని అనేక సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న సమైక్య యూత్ అధ్యక్షులు గంగిరెడ్ల సతీష్ జన్మదిన వేడుకలు కొయ్యలగూడెంలోని ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు సభ్యులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు గంగిరెడ్ల సతీష్ మరియు సభ్యులు కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో సమైక్యంగా ఉండాలి అనే నినాదంతో రాష్ట్రం విడిపోకూడదు అనే సంకల్పంతో ఏర్పాటు చేసిన సమైక్య యూత్ నేటికీ 12 సంవత్సరాలు అయిన సందర్భంగా సమైక్య యూత్ సభ్యులతో కలిసి అధ్యక్షులు సతీష్ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన కోడలు వద్ద భారీ కేక్ ను కట్ చేశారు అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ఎంతోమందికి సేవలు అందించిన సమైక్య యూత్ సభ్యులను గ్రామం ఎప్పటికీ మరిచిపోలేదని గుర్తు చేసుకున్నారు ఆపదలో ఉన్నవారికి వెనువెంటనే రక్త దానం అందించడంలోనూ ఆర్థిక సహాయం అందించడంలోనూ అగ్ని ప్రమాదాలు జరిగి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పించడంలోనూ గ్రామ అభివృద్ధిలోనూ అన్నింట ముందుండి నడిపిస్తున్న సమైక్యత అధ్యక్షుడు గంగిరెడ్ల సతీష్ మరియు సభ్యులను వక్తలు అభినందించారు రానున్న కాలంలో సమైక్యత ద్వారా గ్రామ అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు వారు తెలియజేశారు ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సభ్యుల సహకారం ఎప్పటికీ మరువలేను అని వారు సహకారంతోనే అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటుగా గ్రామంలోని అనేక మందికి అండగా నిలవడం జరిగిందని గుర్తు చేశారు సభ్యుల సహకారంతో రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధిలో తమ సమైక్య యూత్ భాగస్వాము కానుందని అందుకు గర్వంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా సతీష్ కు పలువురు రాజకీయ నాయకులు అధికారులు అభిమానులు నేరుగా మరియు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు చెలియ చేశారు అంతరం గంగిరెడ్ల సతీష్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని 12 సంవత్సరాల పుష్కర సమైక్యత ఆవిర్భావ దినోత్సవం మరియు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నక్క బాబి చెప్పులు మధుబాబు శనగన హిమశంకర్ జె జవహర్లాల్ నెహ్రూ పండిదల విజయ్ గూటపాటి శ్రీహర్ష కంభంపాటి సాయి కృష్ణ కొడపాక పాండు ఏపూరి సతీష్ వాగు పార్థసారధి చిటికిన రమేష్ వీరవరపు నివాస్ దారం రవి గణేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ జాబితా అవకతవకలపై చింతలపూడి కాంగ్రెస్ సంతకాల సేకరణ

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ లో జాబితా ఆవక తవకులపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమాల భాగంలో చింతలపూడిపాత బస్టాండ్ వద్ద నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోసు రెడ్డి చింతలపూడి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఉన్నమట్ల ఎలిజా మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి మద్దతు తెలిపా లనితెలిపారు. ఓట్ చోర్ గద్దె చోడ్ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తిరోధకాళిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ ప్రజల ఓట్లను దోచుకుని మూడోసారి గద్దెరెక్కింది ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడిలేని ఓట్లను హక్కులు వినియోగించుకోకుండా వారికి నచ్చిన నాయకులను ఎన్నుకునే అధికారాన్ని కోల్పోయారు ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటును హక్కుగా పొందాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా మరియు ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషనర్ ముందు పెడుతున్నాం ఒకటి ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలు బహిరంగపరచాలి. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ఫిర్యాదుల వ్యవస్థ అందుబాటులో ఉంచాలి. ఎన్నికలకు చివరి నిమిషంలో ఓటర్ల తొలగింపు లేదా చేర్పులను నివారించాలి స్పష్టమైన కట్ ఆఫ్ తేదీని ముందుగానే ప్రకటించాలి. ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపుకు పాల్పడిన అధికారులు ఏజెంట్ల మీద చర్యలు తీసుకోవాలి. అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగ్గవరపు పెద్ద కోటిరెడ్డి. లింగపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మా దాల బాబురావు. కామవరపుకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. ఆకుల యేసు బాబు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బో ర సుబ్బారావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ తానంకి రమేష్ తానంకి. జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ గార్లపాటి మురళి. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సాదరబోయిన వరలక్ష్మి. విస్సంపల్లి సుందర్రావు లీగల్ సెల్ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరావు. పాల్గొన్నారు.



# పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ నీట మునిగిన స్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ మొత్తం నీటితో నిండిపోయింది. ఈ పరిస్థితికి కారణం పూర్వం ఈ ప్రాంతం మొత్తం వరి మగాని ఉండగా, ఇప్పుడు ఆ భూభాగంలో అనధికారికంగా నిర్మాణాలు చేసిన టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు. పూర్వం ఈ ప్రాంతం నుండి వర్షపు నీరు వెళ్లడానికి ఉన్న 22 అడుగుల వెడల్పైన పంట కాలువను కబ్జా చేసి, దాని మీద గదులు, కాంప్లెక్సులు నిర్మించడం వల్ల నీరు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయింది.దీని కారణంగా రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రెడ్డి నగర్, గిరి నగర్ మరియు పరిసర ప్రాంతాల నుండి వచ్చే వర్షపు నీరు ఇప్పుడు ఆర్టీసీ బస్టాండ్ వద్దే నిలిచిపోతోంది.గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గోవింద రెడ్డి గారి చొరవతో, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తారవి ప్రకాష్ రెడ్డి గారి చొరవతో పెద్ద వర్షాల సమయంలో జెసిబి ఉపయోగించి కాలువలు శుభ్రపరిచి నీటిని చెరువులోకి మళ్లించే చర్యలు తీసుకున్నారు.ఇప్పుడేమో అలాంటి చర్యలు లేవు. కొన్ని నెలల క్రితం ఇదే సమస్యపై కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు మరియు ఆర్డీవో చంద్రమౌళి గారికి వినతిపత్రాలు అందజేసినా, ఎటువంటి స్పందన రాలేదు.ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, తక్షణ చర్యలు తీసుకుని కాలువలను పునరుద్ధరించి, వర్షపు నీటి ప్రవాహానికి మార్గం కల్పించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.దాసరి సుధ

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



ఈ రోజు మడకలవారిపల్లె నందు ఉన్న బాలికల గురుకుల పాఠశాలను గౌరవ బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా. దాసరి సుధ మేడం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినుల కు అందిస్తున్న భోజనం నాణ్యత ను పరిశీలించి అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థినులతో మాట్లాడుతూ మీకు సమస్యలు ఏమైనా ఉన్నాయా,భోజనం బాగా పెడుతున్నారా,బోధన లో ఏమై నా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగింది. బాగా చదువుకొని మన నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు సూచించడం జరిగింది. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను కూడా అందించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ శ్రీ రాజగోపాల్ రెడ్డి,గోపవరం యం.పి.టి.సి శ్రీమతి సరస్వతి,సర్పంచ్ శ్రీమతి లక్ష్మీదేవి పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

వెంకటగిరి నియోజకవర్గం, ఇన్చార్జ్ వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా వెంకటగిరి వై.యస్.ఆర్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనలతో స్థానిక నేదురుమల్లి నివాసం నందు వెంకటగిరి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు ఈ నెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ.ఈనెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లా దగ్గర నుంచి ఎం.ఆర్.ఓ గారి కార్యాలయం వరకు వెంకటగిరి నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి నిరసన ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్సీపి కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, తిరుపతి జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, వెంకటగిరి నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ లో మద్యం నాణ్యత ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



మద్యం నాణ్యత తెలిపే క్యూఆర్ కోడ్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దాన్ని స్కాన్ చేస్తే మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది దాంతో పాటు దాని నాణ్యత కూడా తెలుస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు శుక్రవారం ఆయన మద్యం దుకాణం వద్ద మద్యం ప్రియులకు క్యూఆర్ కోడ్ గురించి తెలియజేశారు

## అత్తల సిద్దవరం గిరిజనులకు శాశ్వతమైన రహదారిని నిర్మించండి

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా డక్కిలి మండలం అత్తల సిద్దవరం గిరిజన కాలనీ 40 కుటుంబలు జాతీయ రహదారికి పది కిలోమీటర్ల దూరంలో శేషాచలం వెలుగొండ అటవీ ప్రాంతంలో మూడు వాగులకు అవతల వైపు గత ఎన్నో తరాల నుండి నివాసం చేస్తున్నారు అంతేకాకుండా ఇక్కడ విశిష్ట దైవం శ్రీ శ్రీ శ్రీ మునేశ్వర స్వామి ఆలయం కూడా ప్రసిద్ధిగాంచినది ప్రతి శుక్రవారం అయితే ఈ గ్రామానికి ఆల్తూరుపాడు గ్రామం నుండి ఉన్న రహదారి సమస్యపై ఈరోజు ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య సంఘటన దృశ్యాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామంలో బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణం ఆగిపోవడంతో అక్కడ నుండి వెళ్ళవలసిన రహదారి గత 8 గత సంవత్సరాల నుండి వర్షాకాలంలో గండిలు పడటంతో ఆ ప్రాంత గిరిజనులకు ఆ సమయంలో రాకపోకులకు చాలా ఇబ్బంది కలుగుతుంది గత ప్రభుత్వంలో ఎఫ్ డి.యర్ నిధులతో నాసిరికం కల్వర్టి నిర్మాణం చేయడంతో కట్టిన సంవత్సరం నుండి మరల రాకపోకలు చాలా ఇబ్బంది కలుగుతుంది అందులో భాగంగానే గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాల వల్ల ఆ ప్రాంత గిరిజనులు రాకపోకలకు పూర్తిగా స్తంభించిపోయి గిరిజనులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అందువలన జిల్లా కలెక్టర్ గారు ఐ టి డి ఎ. పి ఓ గారు వెంటనే స్పందించి అత్తల సిద్దవరం గిరిజన కాలనీకి శాశ్వతమైన రహదారి ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది

# వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



కోడుమూరులో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న తలపెట్టిన వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్‌ను కుడా మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశం మేరకు కోడుమూరు మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పోస్టర్ ఆవిష్కరించారు. శుక్రవారం కోడుమూరులోని పార్టీ కార్యాలయం వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రస్తుతం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణతోపాటు ఈనెల 28న నియోజకవర్గ కేంద్రం కోడుమూరులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్టు వివరించారు. నవంబర్ 24 నాటికి సంతకాల సేకరణ పూర్తవుతుందని, ఆ సంతకాల ప్రతులను మాజీ సీఎం వైఎస్ జగన్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రాష్ట్ర గవర్నర్‌కి అందజేస్తారని తెలిపారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజల మద్దతుతో ర్యాలీ నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమం మొదలవగా, ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారని చెప్పారు. ఈనెల 28న కోడుమూరులో నిర్వహిస్తున్న ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ మాదాలు, ఎంపీటీసీ హనుమంతు, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల కన్వీనర్లు రమేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, మోహన్ బాబు, రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, యువజన విభాగం ఉపాధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, కార్మిక శాఖ విభాగం ఉపాధ్యక్షులు ఆదాం, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, ప్రచార విభాగం జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, రవి కుమార్ రెడ్డి, మల్లారెడ్డి, ధర్మారెడ్డి, రఘునాథ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి గౌతం, కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, వికలాంగుల విభాగం అధ్యక్షులు మునెప్ప మున్నెప్ప, బైరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, కర్నూలు మండల ప్రచార విభాగం అధ్యక్షులు పల్లె నాగిరెడ్డి, రాఘవేంద్ర, తిమ్మారెడ్డి, గడ్డం శివరామిరెడ్డి, కర్నూలు మండల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సంపత్, సి బెలగల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, కోడుమూరు సోషల్ మీడియా అధ్యక్షులు మద్దిలేటి, సుభాన్ భాష, నజీముద్దీన్, షరీఫ్, సుబ్బన్న, చంద్ర, నాగరాజు, మహేంద్ర, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ లో చిన్నటేకూరు వద్ద కావేరి వోల్గా ప్రమాదంలో 19 మంది మృతి





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూల్ జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని కర్నూల్ రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పరిశీలించారు, ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.24 వ తేది తెల్లవారు జామున 3-10 గంటల సమయంలో బైక్ ను ఢీకొనడంతో బస్సు నుండి ఇంధనం లీక్ కావడంతో ప్రమాదం జరిగినది 22 మంది సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన 29 మందిలో 11 మంది మృతదేహాలను గుర్తించారు, ఏపీ నుంచి ఆరుగురు, తెలంగాణ నుంచి ఆరుగురు, తమిళనాడు కర్ణాటక నుండి ఇద్దరు, ఒడిశా బీహార్ నుంచి ఒక్కరొక్కరు ఉన్నారు,మిగిలిన వారిని 16 మంది ఫోరానిక్స్ బృందాలు గుర్తించేపనిలో ఉన్నారని పోలీసులు తెలిపారు, మరణించిన వారికి 5 లక్షలు, క్షేత గాత్రులకు 2 లక్షలు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించిందని అధికారులు తెలిపారు, కేసు నమోదు అయిందని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .,ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన లో భాగంగా స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు, బాధితులను హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇంటెలిజెన్సీ చీఫ్ మహేష్ చంద్ర లాడ్డా,ప్రజాప్రతినిధులు కె డి సి సి బ్యాంక్ చైర్మన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,ఎంపీలు శబరి, బస్తీపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితలు ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద ఘటన పై ఆరా తీసి క్షేత్రగాత్రులనుపరమర్శించారు, బస్సు ప్రమాద ఘటనపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు, కర్నూలు కలెక్టరేట్ 0858-277305, కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి-9121101059, ఘటన స్థలం వద్ద కంట్రోల్ రూమ్ 9121101061, కర్నూల్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9121101075.

# జిల్లాలో ఎఫ్ఎంటి మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజుల శిక్షణ






సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ జిల్లాస్థాయిలో ఎఫ్ఎం టి (ఫార్మర్ మాస్టర్ ట్రైనర్) లకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం, జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయం నందు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడటం జరిగినది, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ యొక్క విధులు బాధ్యతలు గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రతి క్యాడర్కు కేటాయించిన పరిధిలో ఫీల్డ్ స్థాయిలో ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లి ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీలో కాకుండా అదనంగా ఎన్ ఎం ఎఫ్ ఎన్ (నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్) గ్రామ పంచాయతీలలో మోడల్స్ ఏ గ్రేడ్ మోడల్ మరియు ఎనీ టైం మనీ మోడల్స్ వాటిని రైతులతో విస్తృతంగా తీసుకువెళ్లి మంచి దిగుబడి వచ్చే విధంగా చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది ప్రస్తుతం ఫార్మర్స్ 58 మంది ఈ శిక్షణ తీసుకోవడం జరుగుతున్నది.ఈ మాస్టర్ ఐనర్స్ తిరిగి ఫీల్డ్ స్థాయిలో వారికి శిక్షణ ఇచ్చి పూర్తి స్థాయిలో రైతుల వద్దకు ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లే విధంగా వెళ్లాలని పంటల వారీగా ప్రణాళిక చేసుకొని సంసిద్ధం చేసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో

జిల్లా అడిషనల్ డిపి ఎం

జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరివాడు మా జీవయ్య

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



గుంతకల్ నియోజకవర్గంలో అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ అభిమానంగా పిలుచుకునే నాయకుడు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నియోజవర్గ ప్రజలు అభిమానులు ఆప్యాయంగా జీవయ్యఅంటూ పిలుచుకుంటారు అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు జితేంద్ర గౌడ్ మంచికి మానవత్వానికి దానగుణానికి గర్వం అనేది ఏమాత్రం తెలియని వ్యక్తి జితేంద్ర గౌడ్ పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాడు తెలుగుదేశం పార్టీలో ఎంపీపీగా పదవి చేపట్టాడు అనంతరము 2014లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందాడు చంద్రబాబును అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు నియోజవర్గంలో ఎనలేని పోరాటం చేశాడు నిరాహార దీక్షలు కూడా ఆయన చేపట్టాడుఎవరైనా సరే ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్భయంగా ఆయన దగ్గరికి వెళ్లి సమస్యలు చెప్పుకునేవారు ఇప్పటికీ ఆయన నివాసంలో పేదలు సైతం ఇంట్లోకి వెళ్లి సమస్యలు చెప్పుకునేంత మంచితనం ఆయనది గతంలో ఎమ్మెల్యేగా ఉంటూ ఎటువంటి సెక్యూరిటీ లేకుండా మోటార్ సైకిల్ పై ఒక్కడే గుంతకల్ వీధులలో వెళ్లేవాడు ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న జితేంద్ర గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శుభోదయం దినపత్రిక ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నది

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే కు వినతి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఒక విధిపతిరాల అందజేశారు సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న కార్మికులకు గత మూడు సంవత్సరాల నుండి కార్మికులకు చెప్పులు, యూనిఫామ్, నూనె, బ్రౌజులు ఇవ్వడం లేదు మరి మేము ఎలా పని చేయాలని ఎమ్మెల్యే ని అడిగారు. గతం లో పట్టణం చిన్నగా ఉన్నప్పుడు 240 మంది కార్మికులకు పనిచేసేవారు. ఇప్పుడు పట్టణం భారీగా విస్తరించింది రోడ్లు పెరగాయి డ్రైనేజీ పెరిగింది వార్డులు పెరిగాయి కానీ కార్మికుల సంఖ్య కూడా పూర్తిగా తగ్గే ఇప్పుడు 160 మంది పని చేస్తున్నారు. తక్కువ కార్మికులతో పని ఒత్తిడి పెరిగి కార్మికుల అనారోగ్యాలకు గురవుతున్నారు, వెంటనే అదనంగా కార్మికులను 150 మందిని తీసుకోవాలి.సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు అధ్యక్షులు జగదీష్, మున్సిపల్ యూనియన్ రంగనాయకులు, సామిల్, తిమ్మప్ప,హనుమంతు,సురేష్ తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు..

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ అన్యాయం

నైరుతి రెడ్డి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):




పేదవారు డాక్టర్లు కాకూడదా? ఇదేమిటి అన్యాయం వైద్య కళాశాలలు ప్రైవేట్ ఫరం చేస్తారా ప్రభుత్వ ఆధీనంలో ఉంటే పేదవారు డాక్టర్ల అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తే ధనవంతుడే మెడికల్స్ సీట్లు కొంటారు ఇక పేద పేద మధ్యతరగతి విద్యార్థులు డాక్టర్ల అవకాశాలు ఎక్కడుంటాయి అంటూ నైరుతి రెడ్డి కూటమిప్రభుత్వం పై నిప్పులు చెరిగారు శుక్రవారం వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు పోరాటం గోడపత్రికలను వైసీపీ నాయకులు కార్యకర్తలు విడుదల చేశారు ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన అధికారంలో ఉన్నప్పుడు పేదవారు మధ్యతరగతి విద్యార్థుల అనుకూలంగా వైద్య కళాశాలలను నూతనంగా ఏర్పాటు చేశారు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక వాటిని చేసిందన్నారు దీంతో ఎంతో మంది పేద మధ్య విద్యార్థులు వైద్యుల అయ్యే అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాయదారి మొబైల్ మసకబారుస్తోంది జి. బి. యల్ - యు. కె ట్రస్ట్ ప్రతినిధులు





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి.బెళగల్ మండలంలోని సంఘాల గ్రామంలో శ్రీ గొల్ల బుడ్డన్న గారి లక్ష్మమ్మ / ఉదయ్ కుమార్ స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల జిల్లాపరిషత్ పాఠశాలల్లో నిర్వహిస్తోన్న కంటి వైద్య పరీక్షలు మరియు అవగాహనా సదస్సులలో భాగంగా ఈ రోజు సంగాల జెడ్. పి పాఠశాలలో సంస్థ అధ్యక్షులు తరుణ్ కుమార్ కార్యదరి ప్రహ్లాదుడు మరియు వైద్యులు డా. ప్రియాంక, డా. సృజన, టెక్నిషియన్లు రవి, రాజేష్ లు సుమారు 259మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పిల్లలో దృష్టి లోపాలు తరచూ నీరు కారడం, రుద్దడం లాంటి లక్షణాలు, చిన్నపాటి పవర్లు గుర్తించి వారికి మందులు సూచించారు. కంటి సమస్యల పట్ల అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. హెచ్. యమ్ సునీల్ రాజ్, ఉపాధ్యాయులు గ్రామస్తులు, నాయకులు కార్యక్రమంలో లో పాల్గొని జి. బి.యల్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు, ప్రస్తుత సర్పంచ్ బోయ హనుమంతు, రఘు, శోభన్ బాబు, నరసింహుడు పాల్గొన్నారు.

## చెట్లు పర్యావరణ కాపాడుతాయి కరెస్పాండెంట్ ప్రభాకర్

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



వృక్షాలు పర్యావరణాన్ని కాపాడతాయని వృక్షాలనును ప్రతి ఒక్కరూ పెంచాలని శ్రీ సాయి డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ పేర్కొన్నారు శుక్రవారం అంతర్జాతీయ వాతావరణ కార్యాచరణ దినోత్సవ సందర్భంగా సెట్రీస్ ఎన్విరాన్మెంట్ ట్రస్ట్ ,హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలో వెంకటం పల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా రైతులు రాజగోపాల్ రామస్వామి లను కరెస్పాండెంట్ ప్రభాకర్ ఘనంగా సత్కరించారు

## సమస్యలను పరిష్కరిస్తా సిపిఐ దీక్షలను విరమింప వేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



పట్టణంలో ఉన్న సమస్యలు అన్నిటినీ సంవత్సరంలోగా తాను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు 11 రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహిస్తున్న వారిని శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిమ్మరసంను అందించి దీక్షలను విరివింప చేశారు ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న పలు సమస్యలను తాను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు జగదీష్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## దీక్షలు విరమించిన క్షవర వృత్తిదారులు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



కార్పొరేట్ బార్బర్ షాప్ లో తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న క్షవరవృత్తిదారుల సంఘం నాయకులు కాగా శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శిబిరాన్ని సందర్శించి హామీ ఇవ్వడంతో వారు దీక్షలు విరమింప చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ వృత్తి దారులు పాల్గొన్నారు

## పీఠాధిపతి ఎన్నికలో సాంప్రదాయం కాపాడాలని కందిమల్లాయపల్లె విజ్ఞప్తి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి ఎన్నిక పై ఈనెల 28వ తారీఖున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో నిర్వహించు అభిప్రాయ సేకరణకు కందిమల్లాయపల్లె పుర ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద భార్య పెద్ద కుమారుడైన శ్రీ వెంకటాద్రి స్వామి కి మద్దతుగా సంతకాల సేకరణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి పీఠాధిపతిగా,గత ఎన్నో ఏళ్లుగా వస్తున్న వంశపార్యంపర్య సాంప్రదాయాన్ని,ఇప్పుడు కూడా గత సాంప్రదాయాన్నే పాటించాలని కందిమల్లాయపల్లె పుర ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ కోత దశ లో ఉన్న మొక్క జొన్న పంటను మరియు కోసిన కళ్ళలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రస్తుతం తుఫాన్ ప్రభావం ఉన్నందున వకవారం రోజుల వరకు కోతలు కోయ వద్దని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ రావు, మాధురి, రైతులు పాల్గొన్నారు.

## అండర్ 14 విభాగంలో బాలికల జట్టుజిల్లా స్థాయికి ఎంపిక

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



సిద్ధవటం మండలం భాకరాపేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల నుండి స్కూల్ గేమ్స్ విభాగంలో అండర్ 14 విభాగంలో కబడి నందు బాలికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారిలో ప్రణవి,సౌజన్య,శ్రీలక్ష్మి, అంతేకాకుండా అండర్ 14 బాలుర విభాగంలో అజిత్ ఎంపికయ్యా.రు వీరు ఈనెల 28 కోడూర్ హెచ్ఎంఎస్ స్కూల్లో రాష్ట్రస్థాయికి ఎంపికకు అక్కడ జరగనున్న ఆట పోటీలలో అక్కడ పాల్గొంటారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు పిడి రామచంద్ర హర్షం వ్యక్తం చేశారు.

## వర్షాల కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు సమస్యను పరిష్కరించిన టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



మిద్దెలపాలెం (ఒకటో వార్డ్) ఉన్నటువంటి ఆనకట్ట నిండడం జరిగింది, అక్కడున్నటు వంటి ఇండ్లు లోకి నీరు రావడం ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని రితిష్ రెడ్డి అన్న గారి దృష్టికి ప్రజలు తీసుకురావడం జరిగింది, రితేష్ అన్నగారు ఆదేశాల మేరకు ఆ కాలువలు ఉన్నటువంటి అడ్డంకులు తొలగించి నీరు కాలువ వెంబడి వెళ్లేటట్టు క్లియర్ చేయడం జరిగింది కొర్రపాటి సురేంద్ర (నీటి సంఘం చైర్మన్, జనసేన నాయకులు)

## చీమల వివాహ వేడుకలో పాల్గొన్న మండల నేతలు వెంకటరెడ్డి, రమణయ్య

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు మండలం గోపాలపురం గ్రామ చీమల మాల్యాద్రి ధర్మపత్ని కుమారి కుమార్తె మమత వివాహ వేడుకల్లో పాల్గొన్న పామూరు మండల ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి మరియు నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి రమణయ్య నూతన దంపతులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టిడిపి నాయకులు డీలర్ గంధం హరిబాబు, పాలపర్తి రాము మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నగర్ లో అధ్వానంగా రోడ్డు, ఇబ్బంది పడుతున్న వాహనదారులు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ పరిధిలో నెల్లూరు రోడ్డులో నందుగల అయ్యప్ప నగర్ లో రోడ్డు అధ్వాన్నంగా నీటితో నిండిపోయి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా చెట్లు పెరిగిపోయి, దోమల బెడదతో గృహాలు నిర్మించుకున్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నీరు ప్రవహించేందుకు వీలు లేక గృహ నివాసాల మధ్యనే నీరు నిలబడిపోయి గుంతలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.పామూరు పంచాయతీ వారు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

## ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లాఅదనపు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్.కె ఖాదర్ వలీ తనిఖీ చేశాడు. ఆసుపత్రి సిబ్బంది, ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లకు లెప్రసీ, టీబీ, నాన్ కమ్యూనికేషన్ డిసీజెస్, 4.0, కాన్పులు, మరియు సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైన సహాయక చర్యలు అందించాలన్నారు. పై కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జిహారిక, నిత్య ప్రశాంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాజీ మున్నేసా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం చేయి కలపండి ఈ బయ్యారం సీఐ

పినపాక ప్రతినిధి, (శుభోదయం న్యూస్):




డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే మన అందరి ప్రధాన లక్ష్యమని ఈ.బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం పినపాక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులతో ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాలతో గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని సీఐ తెలిపారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు.విద్యార్థులు, యువత తమ పరిసరాలలో, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్రహిత సమాజంతో మన జిల్లా మొదటి స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది, కాలేజీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి





**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):**

మహిళా పోలీస్ శ్రీజా రాణి,నాగలక్ష్మి మహిళలు రక్షణ కోరకు 181 టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించాలి పిల్లల రక్షణ కొరకు 1098 ను ఉపయోగించాలి..బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్)వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డా. డి.ఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ఆచార్య ఎన్ వెంకట్రాంరెడ్డి,డాక్టర్ రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురు స్వప్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా నేడు విద్యార్థులకు కెరియర్ గైడెన్సి అంశాల పట్ల స్థానిక సచివాలయ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి శ్రీజరాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్సీ అంశాలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీజరాని,నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు సమాజంలో పలు అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెడు ప్రభావాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు తెలియచెప్పాలని శ్రీ శక్తి యాప్ ప్రతి మహిళ ఉపయోగించుకోవాలి అని మహిళ రక్షణ కోసం 181 నంబర్ ను చిన్నపిల్లల రక్షణ కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే సంబంధిత అధికారులు మీకు రక్షణ కలిగిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉష,బాల సుబ్బయ్య,వీర లక్ష్మి,శారద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు

# మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే






**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

పోలవరం నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, పోలవరం మ్మెల్యే చిర్రి బాలరాజు ప్రోత్సాహంతో కొయ్యలగూడెం ప్రకాశం కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ మేళాలో నియోజకవర్గం నలుమూల ల నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "యువత తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఈ జాబ్ మేళా ముఖ్యమైన వేదికని, ఎన్డీఏ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం అన్ని విధాలా కృషి చేస్తోందని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొలిశెట్టి వాసు, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, ఎక్స్ జెడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# డా. దాకే అభిమన్యుడు వర్ధంతి వేడుకలకు హాజరైన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు





**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

సంఘ సంస్కర్త స్వర్గీయ డా.దాకే అభిమన్యుడు, చేసిన సేవలు పేద ప్రజల అభ్యున్నతికి చేసిన కృషి ఎన్నటికీ మరువలేనివని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. శుక్రవారం పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో దాకే ఫౌండేషన్ చైర్మన్ దాకే. సుధీర్, ఆధ్వర్యంలో స్వర్గీయ డా.దాకే అభిమన్యుడు, 18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని దాకే. అభిమన్యుడు, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చేసిన అన్నదానం, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేదలకు బట్టలు, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ పేద ప్రజల కోసం దాకే అభిమన్యుడు చేసిన సేవలను కొనియాడారు.. తండ్రి ఆశయాలను ఆకాంక్షను కొనసాగిస్తూ గత 18 సంవత్సరాలుగా దాకే ఫౌండేషన్ పేరుతో దాకే సుధీర్ ఆపదలో ఉన్న పేద ప్రజలకు కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటూ నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం పేదలకు సహాయ సహకారాలు అందిస్తు తండ్రికి తగ్గ తనయుడిగా తమ సేవలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టిసీమ సర్పంచ్ సబ్బరపు శ్రీరామ మూర్తి, పోలవరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, సొసైటీ డైరెక్టర్ తెలగంశెట్టి నాగేశ్వరరావు, పాత పట్టిసీమ ప్రధానోపాధ్యాయులు వీరపరాజు, సత్యనారాయణమూర్తి, సోబ్బన మోహన్, దాకే ఆనంద్, రొక్కల మెషిక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి అభివృద్ధి ప్రదాతకు ఘన సన్మానం చేసిన టీడీపీ సీనియర్ నేతలు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):**

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి ఘన సన్మానం చేసిన టిడిపి సీనియర్ నాయకులు వేంపాటి ప్రసాద్, రాధికా ప్రసాద్ దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా ఎన్నికైన నియోజకవర్గం ముద్దుబిడ్డ,నియోజకవర్గ ఆప్తులు,పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,యంగ్ అండ్ డైనమిక్ లీడర్,అభివృద్ధి ప్రదాత,చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ కి అభినందనలు తెలిపిన చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకులు వేంపాటి ప్రసాద్,రాధికా ప్రసాద్ దంపతులు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రైతులకు రాయతీపై వరి విత్తనాలు పంపిణీ చేయండి

**బిట్రగుంట(శుభోదయం న్యూస్):**



ఇటీవల కాలంలో వర్షాలు ముమ్మరంగా కురిసి రైతులు వరి నారుమళ్లు పెంచుకునేందుకు సన్నద్ధమవుతున్నందున, వారికి రైతుభరోసాకేంద్రాల ద్వారా నాణ్యమైన వరివిత్తనాలు రాయితీపై ప్రభుత్వమే అందించాలని శుక్రవారం నాగులవరంసహకార వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు మద్ది బోయిన వీరరఘుఒకప్రకటనలో కోరారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేసినవిషయంగుర్తుచేశారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు రైతులనుమోసగించి నకిలీ విత్తనాలు అంటగట్టే అవకాశంఉన్నందున ప్రభుత్వం తక్షణం ఈ విషయంపై స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోవాలన్నారు.

## బస్సు దగ్ధమైన ఘటనను తీవ్రంగా కండిస్తున్న ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**




కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా నా మనసు కలచివేసింది. కొందరు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారన్న వార్త తెలిసి తీవ్ర ఆందోళనకు గురయ్యాను. ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతు, ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ స్పోర్ట్స్ ఆధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.

## ఏలూరు రాజమండ్రి హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**




ఏలూరు జిల్లా దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం. జరిగింది ప్రమాదంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న, మరో లారీ. ఒక వ్యక్తి మృతి మరో వ్యక్తికి తీవ్ర గాయాలు క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం సిఐలు ఏపీ మస్తాన్ ,మనోహర్

**గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్)**



అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని సీఐలు ఏపీ మస్తాన్, మనోహర్ హెచ్చరించారు శుక్రవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఇరానీ కాలనీలో పాత నేరస్తుల ఇళ్లల్లో క్షుణ్ణంగా తనిఖీ చేశారు గంజాయి గుట్కా అక్రమ మద్యం జోలికి వెళ్ళిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు



## ప్లాస్టిక్ సర్జరీపై స్పందించిన జాన్వీ

అందం కోసం హీరో, హీరోయిన్లే కాకుండా సాధారణంగా ప్రజలు కూడా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లడం పలు విధాల ప్రయత్నాలు చేస్తూ అందంగా మారిపోతున్నారు. ఇక హీరోయిన్ల విషయానికొస్తే.. ఇండస్ట్రీలో రాణించేందుకు ఎంతకైనా తెలగించేస్తారు. కొందరు గ్లామన్ డోస్‌తో పాపులారిటీ దక్కించుకుంటే.. మరికొందరు మాత్రం తమ అందంతోనే మంత్రముగ్దులను చేస్తుంటారు. ఇంకా కొందరైతే.. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుని తమ బాడీలో సరిగ్గా లేని భాగాన్ని సరి చేసుకుంటుంటారు. ఇలా సినిమా ఇండస్ట్రీలో ఎంతోమంది ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారు. ఇక అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా వచ్చిన జాన్వీ కపూర్ కూడా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, జాన్వీ కపూర్ 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో పాల్గొని క్లారిటీ ఇచ్చింది. "నా ప్రతి నిర్ణయం వెనుక మా అమ్మ సలహా ఉంది. ఆమె అనుభవం వల్ల నేను తప్పులు చేయకుండా ఉంటున్నాను. యువతులు సోషల్ మీడియాలో చూసిన దాన్ని బ్లైండ్‌గా ఫాలో అవ్వకూడదు. ఎవరో చేసినట్లు మనం సర్జరీ చేయించుకోవాలని అనుకోవడం ప్రమాదకరం. అందుకే పారదర్శకత చాలా ముఖ్యం. ఎవరో డాక్టర్‌లుగా నటిస్తూ, ఒక నటికి చేసిన సర్జరీల లిస్ట్ చూపిస్తూ వీడియోలు చేస్తారు. అలా నా ఫొటో పెట్టి బఫెలో ప్లాస్టీ చేసుకుందట అని చెప్పారు. అది చూసిన నేను షాక్ అయ్యా. అలాంటి తప్పుడు సమాచారం విని ఎవరైనా యువతి ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే, అది భయంకరమైన విషయం యువతులు తమ శరీరాన్ని ప్రేమించాలి. మనం మనల్ని అంగీకరించడం సిగ్గు కాదు. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు మన మనసును ప్రభావితం చేయొద్దు.



## సుమ తనయుడి కొత్త సినిమా.. క్రేజీ సాంగ్ వచ్చేసింది

యాంకర్ సుమ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'మోగ్లీ' ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. బబుల్‌గమ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రోషన్.. ప్రస్తుతం సందీప్ రాజ్‌తో జతకట్టారు. ఈ చిత్రంలో రోషన్ సరసన సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ నుంచి లవ్ అండ్ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సయ్యారే అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. కాల భైరవ, ఐశ్వర్య దరూరి ఆలపించారు. ఈ సినిమాకు కాల భైరవ సంగీతమందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫారెస్ట్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు. కాగా.. మోగ్లీ డిసెంబర్ 12న థియేటర్లలో సందడి చేయనుంది.

## 'జటాధర' లోని జో లాలీ జో సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు తన తదుపరి చిత్రం 'జటాధర' తో ప్రేక్షకులను అలరించడానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాను ముఖ్యమైన పాత్రలో నటించారు.వెంకట్ కల్యాణ్ మరియు అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం తెలుగు మరియు హిందీలో నవంబర్ 7న విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమాలోని జో లాలీ జో సాంగ్ ప్రోమోని విడుదల చేసారు. అక్టోబర్ 24న ఈ ఫుల్ లిరికల్ సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రెర్నా అరోరా, శివన్ నారంగ్ మరియు నిఖిల్ నంద భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శిల్ప షిరోడ్కర్, రవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఒక ఫాంటసీ సూపర్‌నేచురల్ థ్రిల్లర్‌గా ప్రచారం చేయబడింది. శివన్ నారంగ్, ప్రేరణ అరోరా, నిఖిల్ నందా మరియు ఉజ్వల్ ఆనంద్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీ మ్యూజిక్ కంపెనీ సౌండ్‌ట్రాక్ ఉంది.






## పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మహేష్ బాబు కాంబోలో మల్టీ స్టారర్?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ షెడ్యూల్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. డైరెక్టర్ మారుతీ దర్శకత్వంలో రాజాసాబ్ అనే సినిమా చేస్తుండగా, ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే, హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వస్తున్న ఫౌజీ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న స్పిరిట్ మూవీ కూడా షూటింగ్ ప్రారంభం కానుంది. వీటి తర్వాత కల్కి సీక్వెల్, సలార్ సీక్వెల్ చిత్రాలు చేయనున్నాడు. ఇక అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు కావడంతో ఫ్యాన్స్, సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. డార్లింగ్ మూవీస్ నుంచి పలు అప్డేట్స్ రాగా, అవి అభిమానులకు సంతోషాన్ని కలిగించాయి. ఈ క్రమంలో, సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రభాస్ సినిమా ప్రస్తావన కూడా వచ్చింది. దివంగత నటుడు కృష్ణంరాజు.. మహేష్%-%ప్రభాస్ కాంబోలో ఒక క్రేజీ మల్టీస్టారర్ సినిమాను చేయాలనుకున్నారట. ఆ సమయంలో డైరెక్టర్ మురగదాస్ వీరిద్దరి కోసం ప్రత్యేక స్టోరీ కూడా రెడీ చేసినట్లు టాక్. అయితే, ఇద్దరు హీరోలు ఇప్పటికే ఇతర ప్రాజెక్ట్‌లలో బిజీగా ఉండడంతో, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయినట్లు సమాచారం. ఈ మల్టీస్టారర్ ఇప్పుడు చేస్తే పాన్ ఇండియా లెవల్లో బ్లాక్ బస్టర్ కావడం ఖాయం అంటూ జోస్యాలు చెబుతున్నారు. ప్రభాస్- మహేష్ బాబుని ఒకే తెరపై చూస్తే ఆ కిక్కే వేరప్పా అని అంటున్నారు. ఇక మహేష్ బాబు క్రేజ్ ఇన్నాళ్లు సౌత్ పరిశ్రమ వరకు మాత్రమే పరిమితమై ఉండేది. ఇక ఇప్పుడు రాజమౌళి సినిమాతో ఎల్లలు దాటడం ఖాయం. మహేష్ బాబు ఇప్పుడు డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. ఈ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాని రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా విడుదలపై పూర్తి క్లారిటీ లేదు. కాగా, మహేష్ బాబు-ప్రభాస్ కాంబోలో సినిమా ఎప్పుడు రూపొందుకుంటుందా అని ఫ్యాన్స్ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## రెడ్ డ్రెస్‌లో సెగలు పుట్టిస్తోన్న శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సందడి తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా లు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా లు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 లో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

